క్లుప్తంగా

సాయిబాబా పాదుకలతో ప్రదక్షిణ



సాయిబాబా పాదుకలతో మందిరం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

నడిగూడెం : దసరా పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో శనివారం సాయిబాబా సమాధి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సాయిబాబా పాదుకలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి రాజశేఖర్‌శర్మ, సాయి సేవా సమితి అధ్యక్షుడు రేపాల పురుషోత్తం, మహేష్, సూర్యప్రకాషరావు, దయాకర్, గణేష్‌రావు, వెంకటేశ్వర్లు, సైదులు, కృష్ణయ్య పాల్గొన్నారు.

బెడ్‌షీట్ల పంపిణీ



గ్రామస్తులకు బెడ్‌షీట్లు అందిస్తున్న దాత మిక్కిలినేని ఇందిర పురుషోత్తమ్‌రావు

మోతె : మండలంలోని సర్వారం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ మిక్కిలినేని ఇందిరపురుషోత్తమ్‌రావు కుమారుడైన మిక్కిలినేని కృష్ణకిరీటి గ్రామస్తులకు దసరా పండుగ కానుకగా శనివారం బెడ్‌షీట్లు (దుప్పట్లు) పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఏలూరి కోటేశ్వరరావు, మేకల గురుకృష్ణ, గ్రామస్తులు గద్దె గణేష్, చందుపట్ల నాగయ్య, నల్లాల శ్రీను, సోముల వెంకన్న, మిక్కిలినేని రాము, అచ్చాలు, లింగయ్య పాల్గొన్నారు.

రతన్‌టాటాకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడరూరల్ : రతన్‌టాటా మృతి పట్ల పట్టణంలోని పబ్లిక్‌క్లబ్‌లో పలువురు ప్రముఖులు ఆదివారం నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. భారతదేశం ఓ వ్యాపార దిగ్గజాన్ని కోల్పోయిందని, వ్యాపార రంగంలో ప్రతిఒక్కరూ రతన్‌టాటాను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ముత్తవరపు పాండురంగారావు, శ్రీరామకవచం వెంకటేశ్వరరావు, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, రావెళ్ల సీతా రామయ్య, భారతరెడ్డి, సత్యబాబు, మేకల వెంకట్రావ్, బొల్లు రాంబాబు, లక్ష్మీనారాయణరెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, మూర్తి, నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు, చిన్ని తదితరులు ఉన్నారు.

కోటయ్య ఆశయ సాధనకు కృషిచేయాలి

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన కాంగ్రెస్ సేవాదళ్ జాతీయ నేత దాసరి కోటయ్య ఆశయ సాధనకు కృషిచేయాలని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బెంజిమెన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని గోవిందాపురంలో నిర్వహించిన కోటయ్య వర్ధంతిలో ఆయన పాల్గొని స్మారకస్తూపం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సుభాష్, షర్మిల, రవికృష్ణ, రాణి, విమన్, నరసయ్య, నాగేశ్వరరావు, సిద్ధు, చందు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత



బహుమతులు అందజేస్తున్న హనుమంతరావు

కోదాడరూరల్ : మండల పరిధిలోని దోరకుంటలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న 300మంది మహిళలకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చౌడం హనుమంతరావు ఆదివారం రూ.లక్ష విలువ చేసే బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ప్రతీక అయిన బతుకమ్మను ఘనంగా నిర్వహించేందుకు అధిక సంఖ్యలో మహిళలు ముందుకురావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో గద్దల వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, ఏసోబ్, సోందు, శ్రీరామ్, భద్రయ్య, యాదయ్య మహిళలు ఉన్నారు.

సాయిబాబా మరణం ముమ్మాటికీ కేంద్రం హత్యే

నేరేడుచర్ల : ప్రొఫెసర్ సాయిబాబా మరణం ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వం హత్యేనని సీపీఐ కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేధావులను జైల్లో నిర్బంధించి చంపేయడం కేంద్ర ప్రభుత్వానికి సులువుగా అయిందన్నారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా నక్సలైట్లతో సంబంధం ఉందనే సాకుతో ఆయనను 9ఏళ్లు నాగపూర్ జైలులో చిత్రహింసలు పెట్టారన్నారు. ఆయన వెంట సీపీఐ నాయకులు సింహాద్రి, రావుల సత్యం, లక్ష్మి, శ్రీను, వెంకన్న, జానయ్య తదితరులున్నారు.

ఘనంగా దుర్గామాత శోభాయాత్ర



నేరేడుచర్లలో దుర్గామాత శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



చిలుకూరులో దుర్గామాత ఊరేగింపులో డ్యాన్స్ చేస్తున్న మహిళలు

హుజూర్‌నగర్ : దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు పట్టణంలో ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా కనకదుర్గ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం దుర్గామాత శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమాలలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కోదాడ పట్టణ, మండల పరిధిలోని పలు గ్రామాల్లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. తొమ్మిదిరోజుల పాటు అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేసిన భక్తులు ఆదివారం ఆనందోత్సవాలతో కోలాటం, డప్పుల వాయిద్యాలతో ఊరేగింపులు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని నిమజ్జనం చేశారు. కార్యక్రమాల్లో నిర్వాహకులు, సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం శ్రీకనకదుర్గ అమ్మవారి శోభాయాత్రను వివిధ వర్గాల ప్రజలకు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులుగా దేవీనవరాత్రి ఉత్సవాలు జరుపుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాతను పుర వీధుల్లో మహిళల కోలాట బృందాల ఆటపాటలు, యువత డ్యాన్స్‌లతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం విగ్రహాలను మునగాల శివారులో గల సాగర్ ఎడమకాల్వలో నిమజ్జనం చేశారు.

చిలుకూరు : మండల వ్యాప్తంగా ఆదివారం కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. నవ రాత్రులు ముగించుకొని అమ్మవారికి ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు.

పాలకవీడు : మండల వ్యాప్తంగా దేవీనవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని ఆదివారం ఆయా గ్రామాల్లో కొలువైన దుర్గాదేవి శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. జాన్‌పహాడ్, గుడుగుంట్లపాలెం గ్రామాల్లో కోలాటాలు, నృత్య ప్రదర్శనలు చేస్తూ నిమజ్జనానికి తరలించారు.

గరిడేపల్లి : దేవీనవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు ఆదివారం దుర్గామాత శోభాయాత్ర నిర్వహించారు. మండలంలోని పొనుగోడు, కీతవారిగూడెం, గానుగబండ, గరిడేపల్లితో పాటు పలు గ్రామాల్లో విగ్రహాలను ఊరేగించి నిమజ్జనం చేశారు.



మునగాలలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్తులు



కోదాడరూరల్ : నయానగర్‌లో అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న మహిళలు, కమిటీ సభ్యులు



హుజూర్‌నగర్ : కనకదుర్గ పూజల్లో పాల్గొన్న నిర్వాహకులు, భక్తులు తదితరులు



గరిడేపల్లి : ఊరేగింపులో పాల్గొన్న మహిళలు, కమిటీ సభ్యులు



పాలకవీడు : జాన్‌పహాడ్‌లో దుర్గాదేవి శోభాయాత్ర



హుజూర్‌నగర్‌లో..

ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పలువురికి సన్మానం



మేళ్లచెరువు : ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానిస్తున్న గ్రామస్తులు

మేళ్లచెరువు : ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉపాధ్యాయ ఫలితాల్లో మండలంలోని కందిబండ గ్రామానికి చెందిన పొనగండ్ల రమేష్‌రెడ్డి ఎస్జీటీ, ముళ్లగిరి రాజేష్ ఎస్జీటీ, అంబటిపూడి నవీన్ ఎస్జీటీ, కందుల కోటయ్య డిగ్రీ లెక్చరర్ ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా వారిని గ్రామానికి చెందిన విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు తహసీల్దార్ గోవర్ధన్, హైకోర్టు న్యాయవాది కందుల వెంకటరమణయ్య, పత్తిపాటి వెంకటేశ్వర్లు, నూకతొట్టి వెంకన్న, రామారావు, లక్ష్మీనారాయణ, నరేష్, మట్టయ్య, కోటయ్య, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబంటి పద్మకు..

గరిడేపల్లి : మండలంలోని పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన అంబంటి పద్మ ఇటీవల నిర్వహించిన డీఎస్సీ ఫలితాలలో స్కూల్‌అసిస్టెంట్ ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా సర్వారం సొసైటీ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామానికి చెందిన వారు తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాలలో ముందుండి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామ విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హరిప్రసాద్‌కు సన్మానం

మునగాల : మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన నిరుపేద గంధం హరిప్రసాద్ యాదవ్ ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఓపెన్ కేటగిరిలో 5వర్యాంక్ సాధించి స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా హరిప్రసాద్‌ను బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. అనంతరం సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ మాట్లాడారు. హరిప్రసాద్ యాదవ్ తండ్రి చిన్నతనంలో చనిపోయినా తల్లి కూలి చేసి కష్టపడి చదివించిందని, తల్లి పడినకష్టాన్ని గుర్తించిన హరిప్రసాద్ లక్ష్యంతో తొలి ప్రయత్నంలోనే ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, నేటి యువత చెడు మార్గాలలో పయనించకుండా పదిమందికి ఆదర్శంగా కష్టపడి ఉద్యోగాలు సాధించే దిశగా పయనించాలన్నారు. అదే విధంగా గ్రామానికి చెందిన నెమ్మాది సైదులు, సూరేపల్లి శ్రావణి డీఎస్సీలో ఎస్జీటీలుగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు గంధం నరేష్, సభ్యులు పచ్చిపాల శ్రీకాంత్, గంధం చిన్న హరి, పచ్చిపాల రవి, లింగరాజు, వినోద్, పవన్, సాయి, వంశీ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



మునగాల : హరిప్రసాద్‌ను సన్మానిస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకుడు రామకృష్ణయాదవ్



గరిడేపల్లి : పద్మను సన్మానిస్తున్న సర్వారం సొసైటీ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2004–05లో పదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం స్థానిక పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కలుసుకుని తమ అనుభవాలను ఒకరితోఒకరు పంచుకున్నారు. అనంతరం తమకు మార్గదర్శనం చేసి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

నడిగూడెం : దసరా పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా కబడ్డీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు శనివారం ముగిశాయి. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి నడిగూడెం, ద్వితీయ బహుమతి శ్రీరంగాపురం, తృతీయ బహుమతి తెల్లబల్లి, నాలుగో బహుమతి బృందావనపురం గ్రామాలు గెలుచుకున్నాయి. అనంతరం విజేతలకు నిర్వాహకులు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు పందిరి వెంకటరెడ్డి, పుట్టా రమేష్, దున్నా శ్రీను, ఏపూరి సుధీర్, పసుపులేటి శ్రీనివాస్, పల్లపు శ్రీనివాస్, దాసరి శ్రీకాంత్, దున్నా శ్రీకాంత్, ఎలుగూరి నాగరాజు, హబీబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 15న శంకుస్థాపన

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ఈనెల 15న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వర్‌రావు ఆదివారం తెలిపారు. కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఏపీపీగా నియమితులైన వెంకటేశ్వర్లు



వెంకటేశ్వర్లు దంపతులను సన్మానిస్తున్న నాయకులు, అధికారులు

కోదాడరూరల్ : కోదాడ సబ్‌కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపీపీ)గా సిలివేరు వెంకటేశ్వర్లు ఇటీవల నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను శాలివాహన సంఘం నాయకులు, పలువురు అధికారులు ఆదివారం సన్మానించారు. అనంతరం సిలివేరు వెంకటేశ్వర్లు మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చలిగంటి రామారావు, మామిడి రామారావు, నర్సయ్య, రాజయ్య, లక్ష్మణ్, హేమలత, వెంకటలక్ష్మి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నేరేడుచర్ల : పట్టణానికి చెందిన గుండు కార్తీక్‌కు ఆదివారం నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. కార్తీక్ మూగ, చెవిటి అంగవైకల్యంతో జన్మించాడు. ఇటీవల అతడు ఆపరేషన్ చేయించుకొని ఇంటికి తిరిగి రావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందజేసినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో విజయదశమి వేడుకలు



హుజూర్‌నగర్ : జమ్మిచెట్టు వద్ద పూజలో పాల్గొన్న ప్రముఖులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్ర స్వామి దేవాలయం ఆధ్వర్యంలో శనివారం దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీసీతాలక్ష్మణ సమేత రామచంద్రస్వామి, ఆండాళ్లమ్మ వార్లను ప్రత్యేక వాహనాలపై ఊరేగించారు. అనంతరం మంగళవాయిద్యాలు, అర్చకుల వేదమంత్రాలతో జమ్మి పూజ వైభవంగా నిర్వహించారు.

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలు దేవాలయాలలో జమ్మిచెట్టు వద్ద పూజలు నిర్వహించారు.

చిలుకూరు : మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో, జమ్మిచెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

మోతె : మండల వ్యాప్తంగా శనివారం విజయదశమి వేడుకలు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పలు గ్రామాల కూడళ్లలో ఏర్పాటు చేసిన జమ్మిచెట్టు వద్ద శమీ పూజలు చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ యాదవేందర్‌రెడ్డి ఆయుధ పూజ నిర్వహించారు. సిరికొండ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా శమీపూజ..

మునగాల : మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం దసరా వేడుకలను వివిధ వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పలు దేవాలయాలలో శమీపూజ నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీవెంకటకనకదుర్గ, శ్రీహరిహరసుత అయ్యప్ప దేవాలయాల్లో నిర్వహించిన శమీపూజల్లో ఆయా దేవాలయాల అర్చకులు కందాళ ప్రశాంతచార్యులు, నరపనేని రామారావు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో విజయదశమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సప్రభాతసేవ, ఆరాధన, మంగళశాసనం, తదితర కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం గ్రామస్తులు జమ్మిచెట్టు వద్ద పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ లక్ష్మణరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లిలో స్థానిక శ్రీరుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయం ఆధ్వర్యంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు, జమ్మిచెట్టుకు శమీ పూజలు చేపట్టారు. అనంతరం వివిధ క్రీడాపోటీలను నిర్వహించి యువతీ యువకులకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ, దేవాలయ కమిటీ చైర్మన్ సింగారపు అరుణాసైదులు, మాజీ సర్పంచ్ ఇరిగెల సీతారాంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తమ్మర శ్రీనివాసరెడ్డిస్వామి, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : దసరా పండుగను కోదాడ పట్టణ, మండల ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శమీ పూజలను చేపట్టారు. తొగర్రాయి సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రి జమ్మిచెట్టు వద్ద ప్రజలు పూజలు చేశారు. నయానగర్‌లో అమ్మవారి వద్ద జమ్మిచెట్టు పూజలతో పాటు పాలపిట్టను దర్శనమిచ్చారు. కార్యక్రమాల్లో తొగర్రాయి ఆలయ కమిటీ చైర్మన్ అమరనాయని వెంకటేశ్వరరావు, నయానగర్‌లో నిర్వాహకులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో శనివారం దసరా పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా వాహనాలకు, ద్విచక్రవాహనాలకు ఆయుధ పూజ నిర్వహించారు. శ్రీరామచంద్ర వారిని ఊరేగిస్తూ జమ్మిచెట్టు వద పూజలు నిర్వహించారు. దేవీమండపాల వద్ద కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారులు, భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : దసరా వేడుకను శనివారం అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. నేరేడుచర్ల విజయదుర్గా ఆలయంలో దేవీనవరాత్రులు ఆదివారం రాత్రి ముగిశాయి. విజయదుర్గ ఆలయం, శివాలయం, విద్యానగర్‌లో గల జమ్మిచెట్టు వద్ద మొలుగు శ్రీనివాసశర్మ, ఉగ్రదండి శివప్రసాద్‌శర్మల వేదమంత్రోత్సవాల మధ్య శమి పూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, నాగండ్ల శ్రీధర్, పోరెపల్లి శేఖర్‌రావు, సురేష్‌రెడ్డి, సీతారాంరెడ్డి, రాంమోహన్‌రావు తదితరులున్నారు.

మేళ్లచెరువు : మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అదే విధంగా ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో శమీపూజ, రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



నడిగూడెం : సిరిపురంలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న భక్తులు



మునగాలలోని అయ్యప్ప దేవాలయంలో శమీపూజలో పాల్గొన్న గ్రామపెద్దలు



మోతె : గన్‌తో ఫైర్ చేస్తున్న ఎస్‌ఐ



చిలుకూరు : బేతవోలులో జమ్మిచెట్టు వద్ద పూజలు చేస్తున్న భక్తులు



నేరేడుచర్లలో జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న ఆయా పార్టీల నాయకులు



కోదాడరూరల్ : తొగర్రాయి వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న చైర్మన్, భక్తులు



మేళ్లచెరువు : శివాలయంలో శమీ పూజ నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు



గరిడేపల్లి : కీతవారిగూడెంలో..